పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సంతోష్

జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీట్లు కేటాయింపుతోపాటు వేడుకలను తిలకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథులు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించే ఏర్పాట్లను పరిశీలించి చర్చించారు. శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటుకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతీయ పతాకాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆవిష్కరిస్తారని, ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో యాదయ్య తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారాన్ని అందించాలి

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సంతోష్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సీజనల్ వ్యాధులు, డెంగీ, చికున్‌గున్యా ప్రబలకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడారు. వీసీలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, ఆగస్టు 14 : పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన బుద్దసముద్రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నూకం నాగరాజు కుటుంబానికి బీమా పరిహారం రూ.2లక్షల చెక్కును బుధవారం బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. పార్టీ పటిష్టతలో కార్యకర్తల పాత్ర కీలకమని, ఎల్లప్పుడూ వారికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, నర్సిరెడ్డి, స్వామి, ఇబ్రహీం తదతరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

విద్యార్థులో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 14 : విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలను అందించడం ద్వారా మరింత రాణిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపకుడు రాఘవేందర్, కౌన్సిలర్లు శ్రీను, సునేంద్ర, బచ్చన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, ఆగస్టు 14 : ప్రజలకు వైద్య సమస్యలు రానీయకుండా మెరుగైన సేవలు అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నల్లమల మారుమూల ప్రాంతమని, పేదలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవలే సర్జికల్ క్యాంప్ ద్వారా ఎంతో మంది పేదలకు ప్రభుత్వ దవాఖానలో ఆపరేషన్లు చేశామన్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ దవాఖానలో అన్ని వసతులు సమకూర్చి మెరుగైన సేవలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్, భీమానాయక్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణశేషు, శ్రీనివాసులు, వైద్యులు పాల్గొన్నారు.

పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలని ఆందోళన

పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాడి రైతులు

అచ్చంపేట రూరల్, ఆగస్టు 14 : పెండింగ్ పాల బిల్లులను చెల్లించాలని మండలంలోని బొమ్మనపల్లికి చెందిన పాడి రైతులు బుధవారం అచ్చంపేట పాలశీతలీకరణ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం పాడి రైతులు లక్ష్మయ్య, శేఖర్, మహేశ్, రామకృష్ణ, ఎల్లయ్య, పవన్, తిరుపతయ్య మాట్లాడుతూ.. గ్రామం నుంచి నిత్యం ప్రభుత్వ అనుబంధ సంస్థ విజయ డెయిరీకి 500లీటర్ల పాలను సరఫరా చేస్తామని చెప్పారు. నాలుగు వారాలుగా తమకు పాలబిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, పాల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్‌కు అందజేశారు. ఈ విషయమై పాలశీతలీకరణ అచ్చంపేట మేనేజర్ కృష్ణను వివరణ కోరగా, రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని, వారం బిల్లులు ప్రభుత్వం జమ చేసిందని, మిగతా రెండు వారాల బిల్లులు అందిస్తామన్నారు.

ప్రోత్సాహకం అందజేత

వెల్దండ, ఆగస్టు 14 : పేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. బుధవారం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల లో టాపర్‌గా నిలిచిన 5,6,7 తరగతుల ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకం ద్వారా రూ.3 వేలు చొప్పున, 8,9,10 విద్యార్థినులకు రూ.5వేల చొప్పున ఎంఈవోతో కలిసి

నగదు అందజేస్తున్న ఎంఈవో

అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రంజత్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి
గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రిన్సిపాల్‌కు సన్మానం

ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

కొల్లాపూర్, ఆగస్టు 14 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజుయాదవ్ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా అధ్యాపక బృందం బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్యలేక మూసివేత దశలో ఉండగా, రామరాజు యాదవ్ మధ్యాహ్న భోజన వసతి, ఉచిత బస్సు పాస్‌లతోపాటు కళాశాలకు సొంత భవనం సాధించారని తెలిపారు. దీంతో ఉత్తీర్ణత శాతాన్ని పెంచి స్వచ్ఛంద సంస్థల ద్వారా విద్యార్థులకు ఇంటర్నెట్ సౌకర్యం, ఉచిత స్టడీ మెటీరియల్, ప్లేస్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు కల్పించి కళాశాలను ప్రగతి పథకంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. అనంతరం రామరాజుయాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు రమేశ్‌కుమార్, వెంకటయ్య, కురుమయ్య, సోఫీపాషా, శివుడు, నర్సింహ, కేశవులు, బాలు, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

చారకొండ, ఆగస్టు 14 : మండలంలోని జేపల్లి పంచాయతీ కార్యదర్శిగా నాలుగేండ్లు పనిచేసి బదిలీపై వంగూరు మండలం సర్వారెడ్డిపల్లికి వెళ్లిన శ్రీలతకు బుధవారం మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, అశోక్‌నాయక్, సైదులు, నార్యానాయక్, యాదగిరి, దిలీప్, శేఖర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కల్వకుర్తి/వంగూరు, అగస్టు 14 : కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్‌తోపాటు వాహనాల తనిఖీ నిర్వహించారు. తర్నికల్ తండా నుంచి వెంకటాపూర్‌కు బైక్‌పై 12లీటర్ల సారా తరలిస్తున్న రాత్లావత్ రాజును అరెస్ట్ చేశారు. అదేవిధంగా వంగూర్ మండలంలోని దేవునితండా,అన్నారం తండా, రంగాపూర్ గ్రామాల్లో దాడులు నిర్వహించారు. 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి, సిబ్బంది రఘు, మాధవి, నార్యా, పరశురాం, డీటీఎఫ్ సిబ్బంది తిరుపతిరెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

'దేశ సమైక్యతను చాటాలి'

లింగాల, ఆగస్టు 14 : జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని బీజేపీ మండల అధ్యక్షుడు సలేశ్వరం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అప్పాయపల్లిలో యువకులతో కలిసి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికీ జాతీయ జెండాను పంపిణీ చేశారు.

జెండాల పంపిణీ..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 14 : మండలంలోని మార్చాల జెడ్పీ ఉన్నత పాఠశాల, యూపీఎస్, పీఎస్‌లో బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కోకన్వీనర్ రాజశేఖర్ బుధవారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

బిజినేపల్లి, ఆగస్టు 14 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మల్లయ్య(55) ఈనెల 12న బైక్‌పై పొలం వద్దకు వెళ్లి వస్తుండగా గేదె అడ్డురావడంతో కిందపడి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ 13న మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఆదిత్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన వీరాచారి, తన భార్య శిరీష(36)తో కలిసి 12వ తేదీన మహబూబ్‌నగర్‌కు వెళ్లి తిరిగి వెళ్తుండగా బిజినేపల్లి వద్ద పంది అడ్డురావడంతో కిందపడి శిరీష గాయపడింది. చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెంది. మృతురాలి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ మరొకరు..

తిమ్మాజిపేట, ఆగస్టు 14 : ఈ నెల 3న బిజినేపల్లి మండలం వట్టెం గ్రామానికి చెందిన బాలస్వామి(32) పోతిరెడ్డిపల్లిలో అంతక్రియలకు హాజరై తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం నిమ్స్‌కు తరలించగా, బుధవారం చనిపోయినట్లు ఏఎస్సై ప్రిక్కిల్లా తెలిపారు. మృతుడి బావమరిది శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

అచ్చంపేట టౌన్, ఆగస్టు 14 : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేసి మాట్లాడారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమయ్యే మందులు, తదితర సామగ్రిపై వైద్యులతో చర్చించారు.

కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి

వెల్దండ, ఆగస్టు 14 :స్వాతంత్ర్య వేడుకల ఆహ్వానపత్రికలో ఎంపీ, ఎమ్మెల్యేల అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పేరు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడం సరికాదని, ఇకనైనా కక్షసాధింపు చర్యలు మానుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వింత చేష్టలు, విపరీత బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర వేశారని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌నర్సింహ

బిజినేపల్లి, ఆగస్టు 14 : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌నర్సింహ అన్నారు. బుధవారం బిజినేపల్లిలోని ఎంజేఆర్ ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పిందే తప్పా ఆచరణలో జరగడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యక్తి సీఎం అయ్యారని, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి నీటిపారుదల ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు ఇవ్వాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించాలన్నారు. సమావేశంలో చంద్రమౌళి, రైతు సంఘం నాయకులు కృష్ణోజీ, శ్రీను, యాదయ్య, మల్లయ్య, నారాయణ, రాములు, ఊశన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

వంగూరు, ఆగస్టు 14 : రైతులకు పెట్టుబడిసాయం అందించకుండా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని సీఐటీయూ జిల్లా నాయకుడు శివరాములు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. రుణమాఫీ మాటున రైతుభరోసాకు కాంగ్రెస్ మంగళం పాడిందన్నారు. గతంలో మాదిరి పెట్టుబడి సాయం అందించకపోవడంతో రైతులు అప్పులు చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా రుణమాఫీ అంటూ కొందరికే చేసి చాలా మందికి అన్యాయం చేసిందన్నారు.

ఆర్టీసీ ఆదాయం పెంచేలా కృషి చేయాలి

అచ్చంపేట టౌన్, ఆగస్టు 14 : ఆర్టీసీ ఆదాయం పెంచేలా కృషి చేయాలని ఆర్ఎం శ్రీదేవి సూచించారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోను సందర్శించి ఆమె మాట్లాడారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ సేవలను ప్రజలు అధికంగా వినియోగించుకుంటారని, అందుకు అనుగుణంగా బస్సులను నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌గా సైదులు

బల్మూరు, ఆగస్టు 14 : ఉమామహేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని కొండనాగులకు చెందిన సైదులు యాదవ్ ఎన్నికైనట్లు గ్రామస్తులు గంగాధర్, అశోక్, చంద్రమోహన్, జహంగీర్, యాదయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామస్తులకు సైదులుయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

వర్షానికి కూలిన మట్టి మిద్దె

లింగాల, ఆగస్టు 14 : మండలంలోని రాయవరంలో మంగళవారం రాత్రి మట్టిమిద్దె కూలీ పెను ప్రమాదం తప్పిన ఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి భారీ వర్షం వల్ల మంగలి రమేశ్ తన కుటుంబ సభ్యులు తన ఇంటి నుంచి రేకుల షెడ్డులోకి వెళ్లారు. ఈ క్రమంలోనే మట్టి మిద్దె కూలిపడి పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ఇల్లు కూలిన విషయం తాసీల్దార్ కార్యాలయంలో చెప్పినట్లు మాజీ సర్పంచ్ మల్లయ్య తెలిపారు.

తిమ్మాజిపేట బంద్ సంపూర్ణం

తిమ్మాజిపేట, ఆగస్టు 14 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ధార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో బంద్ చేపట్టారు. యువకులు ర్యాలీ నిర్వహించి దుకాణాలు, విద్యాసంస్థలను బంద్ చేయించారు. టీజీబీ సీఎల్ స్టాక్ పాయింట్‌లో పనులను నిలిపివేశారు.

కేఎల్ఐ కాల్వ సందర్శన

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 14 : కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వను బుధవారం బీజేపీ నాయకులు సందర్శించారు. మూడేండ్లలో విడుదల చేసిన నీటితో పోల్చితే ఈ ఏడాది కాల్వలకు నీటిని చాలా తక్కువగా విడుదల చేశారని ఆరోపించారు. కేఎల్ఐ నీటిపై చాలా మంది రైతులు ఆధారపడి సాగు చేస్తున్నారని, రానున్న కాలంలో నీటి కష్టాలు తప్పవన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాంభూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అధికారుల మాయాజాలం

కల్వకుర్తి, అగస్టు 14 : కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వ-63 తవ్వడానికి భూసేకరణ అధికారులు వెంకటాపూర్‌కు చెందిన రైతు రాంచంద్రారెడ్డికి నోటీసులు పంపారు. 22 ఏప్రిల్ 2024న నోటీసులు ఇస్తున్నట్లు 30 ఏప్రిల్ 2024 రోజున భూసేకరణ ఉప కలెక్టర్ ఎదుట హాజరుకావాలని నోటీసులో అధికారులు పేర్కొన్నారు. ఈ నోటీసు లేఖపై 09-08-24న కల్వకుర్తి పోస్టాఫీస్ ముద్ర ఉంది. పాత తేదీ వేసి పాత తేదీల్లో హాజరుకావాలని ఉద్దేశపూర్వకంగా నోటీసులు ఇచ్చారని, ఇలాంటి నోటీసుల వల్ల రైతులు అధికారుల ముందు తమ వాదన వినిపించుకునే అవకాశం పోతుందని రైతు ఆందోళన వ్యక్తం చేశారు.

బ్యాగుల పంపిణీ

బల్మూరు, ఆగస్టు 14 : మండలంలోని కొండారెడ్డిపల్లికి చెందిన పంబ రాధాకృష్ణ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.6వేలతో బ్యాగులను పంపిణీ చేశారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 14 : పట్టణంలోని ప్రభుత్వ కోఎడ్యుకేషన్ కళాశాలలో బుధవారం ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సుహాసిని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్‌రావు, రికార్డ్ అసిస్టెంట్ మన్నాన్, అధ్యాపకులు వెంకటయ్య, సుదర్శన్, మల్లికార్జున్, మహేశ్వర్‌రెడ్డి, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా దవాఖానను పరిశీలించిన కలెక్టర్

రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 14 : 'పేరుకే పెద్ద దవాఖానలు' అనే కథనం బుధవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. జిల్లా దవాఖానలో సమస్యల గురించి వెలువడిన కథనానికి కలెక్టర్ సంతోష్ స్పందించి ఆసుపత్రిని పరిశీలించారు. మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాట్లు చేసినట్లు యూత్ అధ్యక్షుడు నరేశ్, కార్యదర్శి సూర్యప్రకాశ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, ఆగస్టు 14 : మండలంలోని తుర్కలపల్లికి చెందిన అక్షిత పుట్టుకతో మూగ అమ్మాయి. వైద్యం కోసం అక్షిత తల్లిదండ్రులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌ను సహాయం కోరారు. స్పందించిన ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ రూ.15వేలను సభ్యుల ద్వారా బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల మిత్ర మండలి, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం గౌడ్, శేఖర్‌యాదవ్, రమేశ్, వెంకటయ్య, మల్లేశ్, బీఆర్ఎస్‌వీ కల్వకుర్తి అధ్యక్షుడు గణేశ్, నరేశ్, తుర్కలపల్లి గ్రామస్తులు శేఖర్‌గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

తిమ్మాజిపేట, ఆగస్టు 14 : మండలంలోని మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు రంగులు వేయించారు. పూర్వ విద్యార్థి మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రూ.73 వేలు సేకరించి భవనానికి రంగులు వేయించడంతోపాటు దేశ నాయకుల చిత్రాలు, దేశ పటాలను వేయించారు.

ఆహ్వాన పత్రిక అందజేత

అచ్చంపేట టౌన్, ఆగస్టు 14 : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు హరేకృష్ణ నిర్వాహకుడు మహేశ్వరదాస్ ప్రభు బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి కార్యక్రమ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 18న పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో వ్యాసరచన, డ్రాయింగ్, భగవద్గీత శ్లోకాల పఠనంపై పోటీలు ఉంటాయన్నారు. గెలుపొందిన వారికి 26వ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హరేకృష్ణ సభ్యులు రాజశేఖర్, శ్రీనివాసులు, పరమేశ్వర్, శ్రీనివాసులు, మురళి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండాలి

చారకొండ, ఆగస్టు 14 :